ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 13-11-2025

పేజీలు : 8

## కన్నుల విందుగా కాలభైరవుడి జన్మదిన వేడుకలు

3లో



## చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా విద్యాశాఖ అధికారి

2లో






3లో

## విద్యార్థులు.. మంచి ఫలితాలను సాధించాలి



## ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే

# చట్టరీత్యా చర్యలు తప్పవు

○ అటవీ భూములను కాపాడడంలో అధికారుల ప్రత్యేక నిఘా

* **అటవీ భూములను కాపాడడంలో అధికారుల ప్రత్యేక నిఘా**

ఇందల్వాయి, నవంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్): ఇందల్వాయి ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల కేంద్రంలోని ఇందల్వాయి ఫారెస్ట్ రెవెన్యూ అధికారి రవి మోహన్ బట్ బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఫారెస్ట్ భూములను ఆక్రమలకు అటవీ భూములు కబ్జాదారుల చేతుల్లో ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన సూచించారు. అటవీ భూములు ప్రజా సంపతి వాటిని అనుమతి లేకుండా ఆక్రమించడం చట్ట విరుద్ధం అని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో అక్రమ నిర్మాణాలు, రోడ్డు, వ్యవసాయ విస్తరణ, ద్వారా ఫారెస్ట్ భూములపై కబ్జాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో

తరువాయి 6లో




## అక్రమ నియామకాలపై

# చర్యలు చేపట్టాలి..

* **పిడిఎస్ యు తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

నిజామాబాద్ రూరల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : తెలంగాణ యూనివర్సిటీ లో 2009,2012 నియామకాలపై హై కోర్ట్ ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏంటో తెలియజేయాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ లో

తరువాయి 5లో



బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి

## చెక్కులు అందజేత

గాంధారి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలం మతుసంగంలో బాధితులకు రూ.52 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు చెక్కులు అందజేశారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యుడు రాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శంకర్ రావు, యూత్ అధ్యక్షుడు సంతోష్, వజీర్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ చేశారంటూ మహిళ దీక్ష



సదాశివనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన స్నేహ మహిళ సంఘ సభ్యురాలు తనకు తెలియకుండా వివోఏ వరలక్ష్మి, గతంలో పనిచేసిన ఐ కె పీ అధికారి లింగంలు గ్రూప్ సభ్యులు బ్యాంకులో తన సంతకాలను ఫోర్జరీ చేసి పదిహేను లక్షల లోన్ తీసుకున్నట్లు అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, స్నేహ మహిళ సంఘ సభ్యురాలు శేకలి త్రివేణి ఆరోపించింది. తనపై ఫోర్జరీ సంతకాలు చేసి పదిహేను లక్షల లోన్ తీసుకున్నారని, ఈ విషయమై డిఆర్డి ఏపిడి , కలెక్టర్లకు సైతం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. తనకు న్యాయం జరిగే వరకూ మహిళా సంఘం ఎదుటే నిరసన దీక్ష చేస్తానని అమె పేర్కొన్నారు. అధికారులు స్పందించి తన ఫోర్జరీ సంతకాలు చేసిన వారిని తక్షణమే సస్పెండ్ చేసి తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

*** ఎంపీడీవో తాహెరా బేగం**



ఎల్లారెడ్డి, నవంబర్ 12(ప్రజా జ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో తాహెరా అన్నారు. బుధవారం మండలంలోని సోమార్ పేట్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని తెలిపారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతిని సాధించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశాలకు ముహూర్తాలు ఖరారు చేసుకోవాలని తెలిపారు. ఎంపీడీఓ వెంట, ఎంపీవో ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి





కామారెడ్డి రూరల్, నవంబర్ 12, ప్రజా జ్యోతి : జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మరియు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ వేణు శర్మ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చిన్న మల్లారెడ్డి కామారెడ్డి మండలము ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఉదయమే పాఠశాల ప్రార్ధనలో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా 9వ తరగతి బోధించుచున్న శ్రీమతి సుశీల గారి పాఠ్యాంశ బోధలను పరిశీలించడం జరిగింది .అలాగే టీచర్ డైరీ పాఠ్య ప్రణాళిక పిల్లల యొక్క నోట్స్ మొదలగునవి సూపర్వైజ్ చేయడం జరిగింది. ఇందులో వేణు శర్మ కూడా పాల్గొన్నారు. తర్వాత పాఠశాల సిబ్బందితో సమావేశమై పలుసూచనలు చేయడం జరిగినది. మరియు మధ్యాహ్న భోజనం రికార్డ్స్ విద్యార్థుల మార్క్స్ రిజిస్టర్స్ చూశారు అలాగే పి ఎం శ్రీ లో భాగంగా మంజూరు చేయబడిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లు రావడంలేదని

# ఇంటిపై ఫ్లెక్సీ పెట్టి నిరసన



నాగిరెడ్డిపేట్, నవంబర్ 12(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇంటి కలను సహకారం చేయాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి బిల్లులను చెల్లించకపోవడంతో ఇంటిపై ఫ్లెక్సీ పెట్టి నిరసన ఓ మహిళా నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే నాగిరెడ్డిపేట మండలంలోని అక్కంపల్లి గ్రామంలో మంగలి ఈశ్వరమ్మ వితంతు ఒంటరి మహిళకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునేందుకు గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభుత్వం నుంచి మంజూరైన ఇంటి పత్రమును అందించారు. కాగా లబ్ధిదారురాలు ఈశ్వరమ్మ ప్రభుత్వ నిబంధనకు లోబడి బేస్మెంట్ వరకు నిర్మించారు. కాగా ఈ బీస్మెంటు నిర్మాణము పనిచేయదని నూతనంగా మరొక బీస్మెంటు నిర్మాణం చేపట్టాలని సూచించారని, దీంతో అప్పటివరకు ఖర్చు పెట్టిన డబ్బులు వృధా అవుతాయి అనే ఉద్దేశంతో ఇంటిని పూర్తిగా నిర్మించారని లబ్ధిదారురాలు తెలిపారు.ఇప్పటివరకు తన బంగారం అమ్మి రెండు లక్షల రూపాయలు,తన కూతురు బంగారం కుదువ పెట్టి రెండున్నర లక్షల రూపాయలు, డ్వాక్రా సంఘం నుంచి రెండు లక్షల రూపాయల రుణమును తీసుకొని ఇప్పటివరకు సుమారు 7 లక్షల రూపాయలను ఖర్చు చేశారని నా స్తోమతకు మించి డబ్బులు ఖర్చు చేశానని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటికి సంబంధించిన బిల్లులను మంజూరు చేయాలని కోరారు. అక్కంపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ పాత బేస్ మెంట్ మీద ఇల్లు నిర్మించడంతో నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో బిల్లు మంజూరు కాలేదు. అక్కంపల్లి పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి 10వేల జరిమానా విధించిన కోర్టు

నిజామాబాద్ రూరల్, నంబర్ 12 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ మోపాల్ మండలంలో ఎస్సై జెడ్ సుస్మిత ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా కులాస్పూర్ గ్రామానికి చెందిన నరేంద్ర మద్యం సేవించి బండి నడిపినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం నిజామాబాద్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మిస్టేక్ ముందు హాజరు పరచగా 10వేల జరిమానా విధించారని ఎస్సై సుస్మిత తెలిపారు. నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే 10 వేల జరిమానా రెండవసారి పట్టుబడితే 15 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు విధించబడతాయని ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు.

# కన్నుల విందుగా కాలభైరవుడి జన్మదిన వేడుకలు

రామారెడ్డి నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో వెలసిన శ్రీకాల భైరవ స్వామి మహా పుణ్యక్షేత్రం స్వామి వారికి ప్రతి సంవత్సరం కార్తీకమాసం పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్వామివారి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుతుంటారు. వేడుకలలో భాగంగా ఉదయం 6 గంటలకు సంతతారాభిషేకం సప్తమి, దేవస్థాన పర్యవేక్షణలో ధ్వజారోహణము, మహా పూజ, దక్షయజ్ఞ కార్యక్రమములు, మధ్యాహ్నం స్వామివారికి సింధూర పూజ, డోలారోహణము, స్వామివారి నీటి కొలనులో పూజలు నిర్వహించి స్వామివారికి స్నానాలను ఆచరించి, స్వామివారిని అందంగా అలంకరించి, అంగరంగ వైభవంగా అందంగా రకరకాల పూలమాలలతో అలంకరించిన ఊయలలో శ్రీ కాలభైరవ స్వామి వారి బంగారు ఉత్సవ విగ్రహంతో ప్రత్యక్షంగా ప్రజలకు భక్తులకు దర్శనం కల్పించడం జరిగింది.స్వామివారి జన్మదిన వేడుకలను ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి జన్మదిన వేడుకలు జరిపించారు. సాయంత్రం భక్తులకు మహా అన్నదాన ప్రసాదం చేయడం జరిగింది. సాయంకాలం ఎడ్ల బండ్ల తో ఘనంగా స్వామివారి ఆలయం చుట్టూరా ఊరేగింపు జరిపారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కథ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేగాక రాత్రి స్వామివారి రథోత్సవము తెల్లవారుజాము సుమారు నాలుగు గంటలకు ఇరు గ్రామాలలోని ప్రధాన పుర వీధుల గుండా ఊరేగింపును నిర్వహించి అనంతరం దక్షయజ్ఞము అగ్నిగుండము లు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమాలకు భారీ బందోబస్తుగా పోలీస్ శాఖ వారు భారీ కేట్లను ఏర్పాటు చేసి వాహనాలకు ఇబ్బంది లేకుండా, ప్రజలకు భక్తులకు సహాయ సహకారాలు అందిస్తున్నరూ,భక్తులకు అందుబాటులో వైద్య సిబ్బంది. అన్నదానం కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛందంగా సేవకులు, యువకులు, పాల్గొని స్వామివారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ , వంశీకృష్ణ శర్మ, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు,భారత్,భాస్కర్ రెడ్డి , ఆయా గ్రామాల భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.















# విద్యార్థులు.. మంచి ఫలితాలను సాధించాలి

*** ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సలాం**

ఎల్లారెడ్డి, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : విద్యార్థులు ఇంటర్మీడియట్ లో మంచి ఫలితాలు సాధించాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, మోడల్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. అడ్మిషన్ రిజిస్టర్,విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారి సామర్థ్యం తెలుసుకోవాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారిపై శ్రద్ధ వహించి ముందుకు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. పరీక్షలు రానున్నాయని, విద్యార్థులను పూర్తిస్థాయిలో పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచడంతో పాటు శుభకార్యాలు, దూర ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ గాంధీ అధ్యాపకులు జహంగీర్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,రాజశేఖర్ ప్రియదర్శిని లక్ష్మణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# భూంపల్లి గ్రంధాలయాన్ని తిరిగి తెరిపించండి

సదాశివనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో గ్రామీణ గ్రంధాలయాన్ని ఇటీవల మూసివేయడంతో తిరిగితెరిపించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డికి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావుతో పాటు పలువురు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామీణ గ్రంథాలయం ఉండగా గత ఆరేళ్ల క్రితం గ్రంధ పాలకుడు మృతి చెందడంతో మూసివేసారని తెలిపారు. మళ్లీ గత చైర్మన్ పున్నా రాజేశ్వర్ హాయంలో పునరుద్ధరించారని ఇటీవల దాన్ని మూసివేశారన్నారు. అందుకు చైర్మన్ స్పందిస్తూ గ్రామపంచాయతీ నుంచి లెటర్ తీసుకొచ్చి తిరిగి తెరిపిస్తామని నిరుద్యోగులకు, విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామన్నారు. గ్రంథాలయం తెరిపించే బాధ్యత తీసుకుంటానని గ్రామ పెద్దలు యువత పెడదారిని పట్టకుండా గ్రంథాలయానికి తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలని సూచించారు. త్వరలోనే గ్రామానికి వచ్చి గ్రామ పెద్దలు యువకులతో మాట్లాడి పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మాజివాడి సింగిల్ విండో చైర్మన్ గంగాధర్, దేవాలయ చైర్మన్ రాజిరెడ్డి, విఠల్రావు, బాలచంద్రన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## రాజకీయ నాయకులతో సమావేశం

ఎల్లారెడ్డి, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల దృష్ట్యా ఆయా పార్టీల రాజకీయ నాయకులతో ఆర్డీఓ పార్థసింహారెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని ఎంపీటీసీ స్థానాల పరిధిలోని ఓటర్ల జాబితాను వెలువరించడం జరుగుతుందని, ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని సూచించారు.అన్ని పార్టీల రాజకీయ నాయకుల ఆమోదం మేరకు తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు రాజేష్, దేవేందర్, బాలకిషన్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



### అంగరంగ వైభవంగా

## మల్లికార్జున స్వామీ కళ్యాణం

నాగిరెడ్డిపేట్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కుర్మా సంఘం ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా అలయం ప్రాంగణంలో వెదపండితులైన బ్రాహ్మణోత్తములు చేత రుద్ర హోమం నిర్వహించారు. అనంతరం మెడలమ్మ, కేతలమ్మ ల మల్లన్నదేవుని కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆహూతులకు అన్నప్రసాద వితరణ చేశారు.

### నేడే ప్రభుత్వ సలహాదారుడు

## పి సుదర్శన్ రెడ్డి జిల్లాకు రాక



నిజామాబాద్ రూరల్: నవంబర్ 12 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ సలహాదారుడుగా ఇటీవల ఎన్నికైన బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి పి సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడుగా ఎన్నికై మొదటిసారి నిజామాబాద్ వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇందల్వాయి టోల్ ప్లాజా వద్దకు రెండు గంటల వరకు వచ్చి ఘనంగా స్వాగతం పలకాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు.

# మాజీ మంత్రి శనిగారం సంతోష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



నిజామాబాద్ రూరల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : మాజీ ఆర్థిక శాఖ మంత్రి, రోడ్లు భవనాల శాఖ మంత్రి శనిగారం సంతోష్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న. హైదరాబాద్ లోని తన నివాసంలో బుధవారం వృద్ధాప్యంలో ఉన్న సంతోష్ రెడ్డిని కలిసి ముందుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రివర్యులు రాష్ట్ర అభివృద్ధికి సామాజిక న్యాయానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయనకు దీర్ఘాయుష్షు ఆరోగ్య సౌఖ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### అవకతవకలకు పాల్పడితే

## శాఖపరమైన చర్యలు తప్పవు

*** సిడిపిఓ పద్మజ**



ఎడపల్లి నవంబర్ 12 (ప్రజా జ్యోతి): ఎడపల్లి మండలంలోని అంగన్వాడి కేంద్రాల పనితీరును సమీక్షించేందుకు సిడిపిఓ పద్మజ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ప్రతి అంగన్వాడి కేంద్రానికి ఇద్దరు సూపర్వైజర్లను పంపి నిర్వాహకుల పనితీరుపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.తనిఖీల సందర్భంగా కేంద్రాలలోని లోటుపాట్లను గుర్తించి, వాటిపై నివేదికలను సిద్ధం చేసిన సూపర్వైజర్లు అట్టి నివేదికను సిడిపిఓ కు సమర్పించారు. అట్టి నివేదికల ఆధారంగా సంబంధితకేంద్ర నిర్వాహకుల పనితీరులో లోటుపాట్లు సవరించేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మజ అంగన్వాడి కేంద్ర నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పిల్లల పోషకాహారం, హాజరు, శుభ్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఆయా కేంద్రాలలో కొందరు నిర్వాహకులు చేస్తున్న అవకతవకలను మానుకోవాలని లేదంటే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచేందుకు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సూపర్వైజర్లు, అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికతనిఖీ చేసిన ఆర్డీవో



ధర్పల్లి నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : భూభారతి పనులను ఆర్ ఓ ఆర్ లో ఉన్న దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలి ......ఆర్ డి ఓ ధర్పల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ రాజేందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల దరఖాస్తుల గురించి తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితిగతిన ఆన్లైన్ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు, డిజిటల్ రికార్డుల నవీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇచ్చిన దరఖాస్తులపై పారదర్శకమైన భూ రికార్డులు అందుబాటులో ఉండేలా అధికారులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. గ్రామ పాలన అధికారులు మండల స్థాయి అధికారుల పనుల పురోగతిని రోజువారీగా నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శాంత, ఆర్ ఐ రాజేశ్వర్, డిప్యూటీ తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు




## కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం జోక్యం చేసుకొని
# అక్రమ నియామకాలపై చర్యలు చేపట్టాలి

* **పిడిఎస్ యు తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

నిజామాబాద్ రూరల్: నవంబర్, 12 (ప్రజా జ్యోతి) : తెలంగాణ యూనివర్సిటీ లో 2009,2012 నియామకాలపై హై కోర్ట్ ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏంటో తెలియజేయాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు పి డి ఎస్ యు తే.యూ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలపటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీ లో ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమకాలు రోస్టర్ ప్రకారం జరగలేదని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏంటో స్పష్టం చేయాలని పిడిఎస్ యు డిమాండ్ చేసింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ నియమకాలపై చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి విద్యార్థులకు విద్య బోధనకు నష్టం కలగకుండా యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయ సలహా పేరు మీద విద్యార్థులు ఫీజుల రూపంలో కట్టిన లక్షలాది రూపాయలు డబ్బులను (దుబారా ఖర్చులు) వృధా చేస్తే విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తాం అన్నారు. కబ్జాకు గురవుతున్న తెలంగాణ యూనివర్సిటీ 50 ఎకరాల భూమి విషయంలో హైకోర్టులో కేసు వేసి యూని వర్సిటీ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తే.యూ పి డి ఎస్ యూ నాయకులు అక్షయ్, రవీందర్, రాకేష్,గౌతం రాజ్, దినేష్, అజయ్, పృధ్వీ, మణికాంత్ వినీల్, రుషేందర్,సురేష్, క్రిష్ణాన్న, బలమణి, సాయి, గాయత్రి, తదితదిరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లులో శ్రమ దోపిడి..
## ఆగమైపోతున్న రైతన్నలు

* **మిల్లుకు వెళ్లిన 615 బస్తాలలో 70 బస్తాల తరుగు**
* **ఆందోళనలో రైతులు**
* **న్యాయం చేయాలంటూ డిమాండ్**

నిజాంసాగర్, ప్రజా జ్యోతి నవంబర్ 12 : రైతన్నలకు ఎటు చూసినా కష్టాలే ఎదురవుతున్నాయి. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట సొసైటీ పరిధిలోని నర్సింగ్ రావు పల్లి మార్కెట్ నుండి ఈనెల 3వ తేదీన 615 బస్తాలతో బీర్కూర్ శ్రీ సిద్ది వినాయక రైస్ మిల్లుకు తరలించారు. కాగా వెళ్లిన ధాన్యం లోడును దింపేసి రైతులకు అనుమతి లేకుండా ధాన్యం లోడులో తరుగు రూపంలో 70 బస్తాలు తక్కువ ఉన్నాయని ఈనెల 10వ తారీఖున రైస్ మిల్లు యజమాన్యం ప్రకటించింది. దీంతో అధికారులు వెంటనే న్యాయం మాకు చేయాలని కోరారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్న రైస్ మిల్లర్లను వెంటనే మూసేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# మహిళలకు స్కూల్ యూనిఫామ్స్ కటింగ్, కుట్టుట పై శిక్షణ

కమ్మర్ పల్లి, నవంబర్ 12, ప్రజా జ్యోతి : నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా నాబార్డ్ వారి సౌజన్యంతో ఎంఈడీపీ (మైక్రో ఎంటర్‌ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్) శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు స్కూల్ యూనిఫార్మ్‌ల తయారీ,కటింగ్ మరియు కుట్టుటలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ నుఇచ్చి సర్టిఫికెట్ లను అందజేసారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాబార్డ్ ప్రతినిధులు మాట్లాడుతూ,గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మహిళలు పొందిన నైపుణ్యాన్ని ఉపయోగించి స్వయం





ఉపాధిని ఏర్పరచుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్వాక్రా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, నాబార్డ్ సహకారంతో మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. శిక్షణలో పాల్గొంటున్న మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తులో స్వయంగా వ్యాపారాలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక మంలో ఏపీఎం కిరణ్, అడెల్లి రవి, సీసీ లు పిర్యా నాయకు, గంగా లలిత, మండల సమాఖ్య చైర్పర్సను రోజా, వాసవి, నాబార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్

రెంజల్, నవంబర్ 12(ప్రజాజ్యోతి): రెంజల్ మండలంలోని బోర్గం, నీల గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకురెంజల్ మండలంలోని బోర్గం, నీలా గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదోడి సొంతింటి కల కలలాగే మిగిలిపోకుండా ఆ కలను సహకారం చేసే దిశగా ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జావిదొద్దిన్,సాయి రెడ్డి,అంజయ్య, రమేష్, బాబు, కార్తీక్, కిరణ్,సంజీవ్, గంగాధర్, యోగేష్, మోహినుద్దిన్, తదితరులు పాల్గొన్నారు..

## నేడు ప్రభుత్వ సలహాదారుడు జిల్లాకు రాక



రెంజల్, నవంబర్, 12 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ సలహాదారుడుగా ఇటీవల ఎన్నికైన బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి పి సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడుగా ఎన్నికై మొదటిసారి గా నిజామాబాద్ జిల్లాకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇందల్వాయి టోల్ ప్లాజా వద్దకు రెండు గంటల వరకు వచ్చి ఘనంగా స్వాగతం పలకాలని రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు.



## కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో విచారణ.. జనవరికి వాయిదా

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్‌కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే.

## స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధం: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. "అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితికి మనం ఎదగాలి" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

* **అటవీ భూములను కాపాడడంలో అధికారుల ప్రత్యేక నిఘా**







ఇందల్వాయి, నవంబర్ 12,(ప్రజా జ్యోతి న్యూస్): ఇందల్వాయి ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల కేంద్రంలోని ఇందల్వాయి ఫారెస్ట్ రెవెన్యూ అధికారి రవి మోహన్ భట్ బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఫారెస్ట్ భూములను ఆక్రమలకు అటవీ భూములు కబ్జాదారుల చేతుల్లో ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన సూచించారు. అటవీ భూములు ప్రజాసంపతి వాటిని అనుమతి లేకుండా ఆక్రమించడం చట్ట విరుద్ధం అని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో అక్రమ నిర్మాణాలు, రోడ్డు, వ్యవసాయ విస్తరణ, ద్వారా ఫారెస్ట్ భూములపై కబ్జాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఫారెస్ట్ భూముల రక్షణ కోసం ఫారెస్ట్ యాక్ట్ 1967 కింద కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన సూచించారు. ప్రకృతిని రక్షించడం మన అందరి బాధ్యత ప్రభుత్వం అనుమతి లేకుండా ఒక అంగుళం కూడా ఫారెస్ట్ భూమిని ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రాకేష్, ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 14న ఎల్బీ స్టేడియంలో అరైవ్ అలైవ్



రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 14వ తేదిన భారి స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పోలీసు శాఖ, రవాణా శాఖ, కార్పోరేట్ సంస్థలు, సినీ ప్రముఖులు , ప్రజా ప్రతినిధులు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పరస్పర సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు . డిసెంబర్, జనవరి నెలలో ప్రజా చైతన్యకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ , హైదరాబాద్ సీపీ సజ్జనార్ , సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ జోయెల్ డేవిస్, మల్టీజోన్ -1 ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి, రోడ్ సెఫ్టీ ఎస్పీలు సందీప్ , మనోహర్ పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు



చెరువుల అభివృద్ధి అంటే అందాలు అద్దడం ఒక్కటే కాదని.. దాని అవసరాలు నెరవేరే విధంగా వాటిని తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ సూచించారు. సకల జీవకోటికీ ప్రాణాధారంగా వాటిని రూపొందించాలని అన్నారు. చెరువుల్లో ఆక్రమణలను, పోసిన మట్టితో పాటు.. కొన్నేళ్లుగా పేరుకుపోయిన పూడికను, దుర్గంధాన్ని తొలగించిన తర్వాత మిగతా ఆకర్షణలపై దృష్టి పెట్టాలని సూచించారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)కింద చెరువులను అభివృద్ధి చేస్తున్నవారు ఈ విషయాలపై దృష్టి పెట్టాలన్నారు. శిల్పకళావేదికలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం బుధవారం నిర్వహించిన సౌత్ ఇండియా సీఎస్ఆర్ సమ్మిట్‌లో హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ ప్రసంగించారు. సీఎస్ఆర్ నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా ఆయా సంస్థలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చెరువుల పునరుద్ధరణను హైడ్రా ఎలా చేపట్టిందనేది పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటతో పాటు..నగరంలో మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణ గురించి వివరంగా తెలిపారు. చెరువుల్లో వరద నీరు నిలిచేలా లోతు పెంచాల్సినవసరం ఉందని.. అలాగే ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సరిగా ఉండేలా చూడాలన్నారు. చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా హైడ్రా చర్యలను కూడా వివరించారు.